CAREERINDIA

# CENTRAL BOARD OF SECONDARY EDUCATION

## CLASS X -2018-19

## TELANGANA TELUGU (CODE-089)

## SAMPLE PAPER

సమయం: 3 గంటలు　　　　　　　　　　　　　　　　　　　　మార్కులు: 80

### విభాగం – ఎ Section-A (10 Marks)

I. ఈ క్రింది గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం రాయండి　　　　5 x 2 = 10M

మన జానపద కళారూపాలలో "కురవంజి" చాలా ప్రాచీనమైనదని అనేకమంది పరిశోధకుల అభిప్రాయం. తెలుగు కావ్యాలలో కురవంజి ప్రస్తావన చాలా చోట్ల కనిపిస్తుంది. కొందరు "కొరవంజి" అని కూడా పిలుస్తుంటారు. పరిశోధలకుల దృష్టిని బట్టి ఆలోచిస్తే "కురవంజి" కొన్ని మార్పులతో యక్షగానంగా మారిందని చెప్పవచ్చు. కురవంజి అంటే కొరవజాతి స్త్రీ అనీ, ఎరుక చెపుతూ ఆ స్త్రీ చేసే నాట్యంగా ఈ కళారూపం ప్రసిద్ధి చెందింది. పదహారవ శతాబ్దిలోనే ఈ నృత్యం ఉందనీ, అప్పటికే అది చాలా పాతదని అంటున్నారు. అయ్యలరాజు రామభద్రుడు తన రామాభ్యుదయంలో "చక్కని కొరవంజి మేళముల గేళికలు సల్పిరి" అని అనడం వల్ల చాలాకాలంగా కొరవంజి నాట్యం ఉందని ఊహించవచ్చు. ఎరుక చెప్పడం అంటే మనకు తెలుసు. వశీకరణ, ఆకర్షణ, సాముద్రికం ఇలాంటి విద్యలు ఎన్నో మనకు ఉన్నాయి. ఈ కురవంజులలో రెండు రకాలున్నాయి. మొదటిది శృంగార కురవంజులు, రెండవది వేదాంత కురవంజులు. మొదటిరోజుల్లో విడిగా ఉన్న ఈ పాత్ర ఎలా కావ్యాలలో ప్రవేశించిందో మాత్రం ఇదీ అని చెప్పలేము. సమాజంలో రాజకీయ, సాంఘిక మార్పులు ఎన్ని వచ్చినా ఈ కళారూపాలు ఇంకా చెదిరిపోకుండా నిలిచి ఉండటం సంతోషించదగిన విషయం.

ప్రశ్నలు:-

1. కురవంజి అంటే
   - i. కొరవజాతి పెద్దమనిషి　　iii. అరవజాతి మనుషులు
   - ii. కొరవజాతి పురుషుడు　　iv. కొరవజాతి స్త్రీ
2. "చక్కని కొరవంజి మేళముల గేళికలు సల్పిరి" ఈ వాక్యం ఉన్న రచన
   - i. వియ్యాలవారి అభ్యుదయం　　iii. అయ్యలరాజు రామభద్రుడు – రామాభ్యుదయం
   - ii. గురజాడ-కన్యాశుల్కం　　iv. శ్రీదేవి-కాలాతీతవ్యక్తులు
3. పరిశోధకుల దృష్టిని బట్టిని ఆలోచిస్తే
   - i. కోరవంజి యక్షగానంగా మారింది　　iii. సంగీతంలో ఒక రాగంగా మారింది
   - ii. తోలుబొమ్మలాట అయింది　　iv. పగటి వేషగాడిగా రూపుదిద్దుకుంది
4. ఎరుక చెప్పడంతో పాటుగా మనకున్న విద్యలు
   - i. మంత్రతంత్రాలు, జాతకాలు, చక్రాలు　　iii. సాముద్రికం, ప్రశ్నలు, హేతువులు
   - ii. పాచికలు, ఆకర్షణ, జాతకాలు　　iv. వశీకరణం, ఆకర్షణ, సాముద్రికం
5. మొదటి రోజుల్లో ఈ కొరవంజి అనే పాత్ర
   - i. కావ్యాలలో ఉంది　　iii. విడిగా ఉంది.
   - ii. పురాణంలో ఉంది　　iv. కలసి ఉంది

### విభాగం– బి Section-B (14 Marks)

II. వృద్ధుల ప్రాధాన్యత తెలుపుతూ, నేటి సమాజంలో వృద్ధుల పట్ల ప్రజల వైఖరి ఎలా ఉండాలని నీవు ఆశిస్తున్నావో తెలుపుతూ "**నమస్తే తెలంగాణ**" దినపత్రికా సంపాదకుని గాంధీనగర్, జగిత్యాల మహబూబ్ నగర్ జిల్లా నుండి శేఖర్ రాసినట్లుగా లేఖ రాయండి.

1 x 6 = 6M

www.careerindia.com

III. నీ పేరు అభీష్, రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలో నీకు ఉత్తమ వక్తగా బహుమతి వచ్చింది. ఎన్నాళ్ళనుండో నీవు కంటున్న కల నిజమయ్యింది. నీ మనసులోని భావాలు దినచర్యరూపంలో రాయుము. 1x4 = 4M

CAREERINDIA

IV. నీ పేరు వాణి. హైదరాబాద్ లోని చిక్కడపల్లి ప్రాంతంలో నివసిస్తున్నావు. మీ ప్రాంతంలోఉన్న నగర కేంద్ర గ్రంధాలయములో డిసెంబర్ 25 న "తెలంగాణ జాతీయాలు – సామెతలు వాటి వైభవం" అనే అంశముపై ఒక కార్యక్రమము జరిగింది. ఈ క్రింది ఆధారాలతో నమస్తే తెలంగాణ దిన పత్రికకు వార్తనివేదిక రాయండి. 1x4 = 4M

నగర కేంద్ర గ్రంధాలయం – డిసెంబర్ 25 – మంగళవారం – చిక్కడ పల్లి – తెలుగు సాహిత్య కార్యక్రమం – జాతీయాలు – సామెతలు – గొప్పతనం – ముఖ్య అతిధి – డా" రవ్వా శ్రీహరి – ఉపన్యాసం – తెలంగాణ భాష – జీవమున్నది – దేశ భాషల్లో అందమైనది – ఉపన్యాసం ముగింపు – కవి నలిమెల భాస్కర్ రచించిన పుస్తకం – తెలంగాణ పదకోశం – ఆవిష్కరణ , విడుదల – జాతీయ గీతాలాపన.

## విభాగం – సి. Section-C (24 Marks)

V. క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువున ఈయబడిన ప్రశ్నలకు క్రింద గల జవాబులలో సరైన దానిని ఎన్నుకుని రాయండి 3x1 = 3M

మన శాస్త్రంబులు హక్కులున్ మనములున్ మాంగల్యముంబొందిపా

i. పై పద్యములో గల గణాలు ఏవి?
 (అ) భ,ర,న,భ,భ,ర,వ (ఆ) మ,స,జ,స,త,త,గ
 (ఇ) స,భ,ర,న,మ,య,వ (ఈ) న,జ,భ,జ,జ,జ,ర

ii. పై పద్యంలో యతిమైత్రి ఎన్నో అక్షరము?
 (అ) 11వ అక్షరము (ఆ) 12వ అక్షరము
 (ఇ) 13వ అక్షరము (ఈ) 14వ అక్షరము

iii. పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది?
 (అ) శార్దూలం (ఆ) ఉత్పలమాల
 (ఇ) చంపకమాల (ఈ) మత్తేభం

VI. కింది ప్రశ్నల దిగువ ఇచ్చిన జవాబులలో సరైన జవాబును ఎంచుకుని రాయండి 3x1 = 3M

i. "సుట్టాలకు మర్యాదజేయ గుంపు గట్టినట్లు గుబుర్గ వాయిలు పొదలు పెరిగినవి" ఇందులో ఏ అలంకారం ఉంది
 (అ) అతిశయోక్త్యలంకారము (ఆ) క్రమాలంకారము
 (ఇ) ఉపమాలంకారము (ఈ) అర్థాంతరన్యాసాలంకారము

ii. వస్తువు యొక్క స్థితిని ఉన్నదానికన్నా అధికము చేసి చెపితే అది .....
 (అ) ఉపమా (ఆ) క్రమ
 (ఇ) అతిశయోక్తి (ఈ) రూపక

iii. "క్రమ" అలంకారమునకు ఉదాహరణ
 (అ) బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సృష్టి, స్థితి, లయ కారకులు (ఆ) ఆ తోట నందనవనము వలె ఉన్నది
 (ఇ) కర్షకుడు ఆహారాన్ని సమకూరుస్తాడు, శ్రమ జీవులకు అసాధ్యమైనది లేదు (ఈ) మోదుగవనం కొత్తబాటకు మంగళార్తులు పట్టున్న ముత్తైదువ వలె నిలబడింది.

VII. ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి. 3x 1 = 3M

i. సంఖ్యాపూర్వకాలు
 (అ) ద్వంద్వ సమాసం (ఆ) బహుబ్రీహి సమాసం
 (ఇ) రూపక సమాసం (ఈ) ద్విగు సమాసం

www.careerindia.com

ii. రూపక సమాసమునకు ఉదాహరణ

(అ) చిగురుబోడి (ఆ) వనజనేత్ర

(ఇ) ముక్కోటి దేవతలు (ఈ) చినుకుపూలు

iii. మచ్చెములవంటి కన్నులు గలది ఈ విగ్రహ వాక్యమునకు సమాసపదం

(అ) మచ్చెముల కన్నులు (ఆ) మచ్చెములు, కన్నులు

(ఇ) కన్నులవంటి మచ్చెముల (ఈ) మచ్చెకంటి

VIII. క్రింది ప్రశ్నల దిగువనిచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి 6 x 1 = 6M

i. ధీరురాలు విడదీసి రాయండి

(అ) ధీరు+రాలు (ఆ) ధీర+రాలు

(ఇ) ధీర+ఆలు (ఈ) ధీరు+ఆలు

ii. విభాష అనగా

(అ) ప్రవృత్తి, అప్రవృత్తి (ఆ) వైకల్పికం, ప్రవృత్తి

(ఇ) బహుళం, నిషిద్ధం (ఈ) వైకల్పికం, నిషిద్ధం

iii. కడు+అనుగు కలిపి రాయండి

(అ) కడుయనుగు (ఆ) కడనుగు

(ఇ) కట్ట అనుగు (ఈ) కట్టనుగు

iv. "అయ్యాదిమశక్తి" ఏ సంధి ప్రకారం జరిగినది

(అ) త్రికసంధి (ఆ) యడాగమ, త్రికసంధి

(ఇ) యణాదేశ, త్రిక సంధి (ఈ) యడాగమ సంధి

v. ద్విరుక్తటకారసంధి ఏయే శబ్దములపై జరుగుతుంది

(అ) పేద, బీద (ఆ) కుఱు, కడు

(ఇ) అవి, ఇవి (ఈ) మిట్లు, తునియాలు

vi. 'మీరుదలరు' ఏ సూత్ర ప్రకారము ఈ సంధి జరిగినది.

(అ) ప్రథమ మీది పరుషములకు గసడదవలు బహుళము గానగు

(ఆ) ఈ కార్యము కళలను క్రియల మీద సహితము కానంబడి యెడి

(ఇ) తెనుగుల మీది పరుషములకు గసడదవలు రావు

(ఈ) ద్వంద్వంబు నంబదంబు పయి పరుషములకు గసడదవలురావు

IX. ఈ క్రింది వాక్యాలలోని పర్యాయపదాలు గుర్తించి రాయండి 3 x 1 = 3M

i. మహిళలులేని ప్రపంచం సూర్యుడు లేని ఆకాశంలా ఉంటుంది. అందుకే పెద్దలు అతివలను గౌరవించారు

ii. చిత్తమును మనసును జోడించి భగవంతుని ధ్యానం చేయాలి.

iii. రామేశ్వరం వద్ద సముద్రములో గల సేతువు సునామీలు రాకుండా భారతీయులను ఆనందజలధిలో ఉంచుతుంది

X. క్రింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి సొంతవాక్య ప్రయోగం చేయండి 2 x 2 = 4M

i. తృణప్రాయం iii. ఓనమాలు దిద్దు

ii. సుగ్రీవాజ్ఞ iv. భగీరథ ప్రయత్నం

XI. క్రింది సామెతలలో రెండింటికి అర్థాలు రాయండి 2 x 1 = 2M

i. దొంగకు తేలు కుట్టినట్లు

ii. పిట్ట కొంచెం కూత ఘనం

iii. శంఖంలో పోస్తే గాని తీర్థం కాదు

iv. మెరిసేదంతా మేలిమి కాదు

CAREERINDIA
www.careerindia.com

CAREERINDIA

## విభాగము – డి Section–D (32 Marks)

XII. క్రింది ప్రశ్నలలో రెండింటికి నూరేసి పదాలలో సమాధానాలు రాయండి 2 x 3 = 6M

i. "ఎంత చెడ్డ గని, ఎంత బాగా బతికినగని ఇంకోణి ఆసరతోటి మంది భుజాలనెక్కి నడవకుండ పయినం సాగితే సాలు" అన్న అక్క మాటల్లో ఆంతర్యం ఏమై ఉంటుంది?

ii. అందరు యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక రెవెన్యూ ఆఫీసర్ అధ్యక్షత వహించడమేమిటి అని సామల సదాశివ అనుకోవడంలో ఉద్దేశమేమిటి?

iii. పత్రికల్లోని సంపాదకీయాలకు సాధారణ వార్తాంశాలకు మధ్యనున్న భేదాలేవి?

iv. గోలకొండ పట్టణం అందచందాలు, వైభవం, విశిష్టత గూర్చి విశ్లేషించండి?

XIII. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని మూడింటికి అరవైయేసి పదాలలో సమాధానములు రాయండి? 3x 2 = 6M

i. సామల సదాశివగారు కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారిని గురుస్థానీయులుగా ఎందుకు భావించారో వివరించండి

ii. డా|| పాకాల యశోదారెడ్డి గారిని పరిచయం చేయండి?

iii. సంపాదకీయాల్లోని భాష శైలి ఎట్లా ఉంటుంది?

iv. నాటి తెలంగాణలో కూడ తెలుగు భాష ఉచ్ఛస్థితిలో ఉందని ఎట్లా చెప్పగలవు?

XIV. ఈ క్రింది పద్యంలో ఒకదానికి ప్రతిపదార్థమును రాయండి 1x6=6M

1. నీ యొడిలోన పెంచితివి నిండుగ కోటి తెలుంగు కుర్రలన్!
ప్రాయము వచ్చినంతనె కృపాణములిచ్చితి, యుద్ధమాడి వా
జ్రేయ భుజాబలమ్ము దరిసింప జగమ్ము, నవాబుతో సవాల్
చేయుమటంటి; వీ తెలుగు రేగడిలో జిగి మెండు మాతరో!

2. కారే రాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే?
వారేరి సిరి మూట గట్టుకొని పోవంజాలిరే? భూముపైఁ
బేరైనం గలదే? శిబిప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు? వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా!

XV. క్రింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి నూరేసి పదాలలో సమాధానాలు రాయండి 2 x 3 = 6M

i. సిరిమూటగట్టుకొని పోవం జాలిరే అనడంలో బలిచక్రవర్తి ఆంతర్యమేమై ఉంటుంది?

ii. నరరూప రాక్షసులంటే ఎవరు?

iii. మనుషులు పదుగురు కూడితే ఒక ఊరవుతుంది అని సినారే ఎందుకు అని ఉంటాడు?

iv. నేడు నగరజీవనం ఎందుకు సంక్షిప్తంగా మారిందో విశ్లేషించండి?

XVI. క్రింది ప్రశ్నలలో రెండింటికి నూట ఇరవైయేసి పదాలలో జవాబులు రాయండి 2 x 4 = 8M

i. రామాయణం ఆధారంగా అన్నదమ్ముల అనుబంధాన్ని విశ్లేషించండి?

ii. భరతుని పాదుకా పట్టాభిషేకం గురించి రాయండి?

iii. శ్రీరామునికి గల పితృభక్తిని గురించి రాయండి?

iv. వాలి సుగ్రీవుల యుద్ధాన్ని వర్ణించండి. వాలి వధ న్యాయమా? కాదా? వివరించండి?

www.careerindia.com